

ఆంధ్రజ్యోతి
WWW.ANDHRAJYOTHY.COM

హనుమకొండ రూరల్

HANUMAKONDA RURAL ■ శుక్రవారం 5 డిసెంబరు 2025



# చెకుముకి పోటీలకు డీపీఎస్ విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న డీపీఎస్ చైర్మన్ రవికిరణ్‌రెడ్డి

ధర్మసాగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి చెక్ ముకి సైన్ పరీక్షలకు ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల ఢిలీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి గురువారం తెలిపారు. ఇటీవల హనుమకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 8వ తరగతి విద్యార్థి అపూర్వ్ శ్రీవాత్సవ, 9వ తరగతి విద్యార్థి ఎస్.యువరాజ్, 10వ తరగతి విద్యార్థి ఎన్.వర్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణమన్నారు. విద్యార్థుల గెలుపునకు కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయులను, ఇతర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

ఈనాడు
హనుమకొండ
శుక్రవారం డిసెంబరు 5, 2025


# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న డీపీఎస్ ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి**

**ధర్మసాగర్, న్యూస్‌టుడే:** మండలంలోని పెద్దపెండ్యాలకు చెందిన దిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మన్ వి. రవికిరణ్‌రెడ్డి గురువారం తెలిపారు. అపూర్వ శ్రీవాత్సవ (8వ తరగతి), ఎస్. యువరాజు (9వ), ఎన్. వర్షిత్ (10వ) ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.